కుటుంబ కలహాలు..భూ తగాదాలు

- సమస్యను పరిష్కరించుకుందామని స్నేహితుడితో పిలిపించి..ఆపై మద్యం తాగి..
- తమ్ముడి తలపై సుత్తితో కొట్టి హత్య..
- పరారీలో నిందితుడు
- దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

దుండిగల్, డిసెంబర్ 22: కుటుంబ కలహాలు, భూత గాదాల నేపథ్యంలో పరిష్కరించుకుందామని స్నేహితుడితో పిలిపించి.. మద్యం తాగి సొంత తమ్ముడిని అన్న హత్య చేశాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బహదూర్‌పల్లి సాయినాథ్ సొసైటీలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, రాయలా పూర్ గ్రామానికి చెందిన మాదాసు సంతోశ్(33), సందీప్(30) అన్నదమ్ములు. సంతోశ్ కొంతకాలంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్‌లో భార్య, పిల్లలతో కలిసి నివాసం ఉంటుండగా, సందీప్ తన సొంత గ్రామంలోనే భార్యా పిల్లలతో కలిసి ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా భూతగాదాల తోపాటు కుటుంబ కలహాలు చోటు చేసు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో తమకు సమీప బంధువు, రాయలాపూర్ గ్రామా నికి చెందిన ఆటోడ్రైవర్ మన్నె శేఖర్ ద్వారా భూతగాదాలను పరిష్కరించుకుం దామంటూ తన తమ్ముడిని తీసుకురావా లని సంతోశ్ కోరాడు. దీంతో శనివారం

మృతుడు సందీప్(ఫైల్)

సాయంత్రం శేఖర్.. తన ఆటోలో సందీప్‌ను తీసుకొ చ్చాడు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పల్లి సాయినాథ్ సొసైటీలో రోడ్ నంబర్ 4 వద్దకు తీసుకొ చ్చాడు. అనంతరం ముగ్గురు కలిసి రాత్రి పొద్దుపోయేంత వరకు మద్యం సేవించారు. అనంతరం ఆస్తి వివాదాలకు సంబంధించిన విషయాన్ని చర్చిస్తుండగా రాత్రి 11 గంటల సమయంలో సంతోశ్.. తన బైక్‌లో దాచుకున్న సుత్తెను తీసుకొని తమ్ముడు సందీప్ తలపై విచక్షణారహి తంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రగా యాలపాలైన సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సంతోశ్.. బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యాడు. ఇదే విషయాన్ని అక్కడే ఉన్న మన్నె శేఖర్.. సందీప్,సంతోశ్‌ల సమీప బంధువు డి.పోచంపల్లిలో నివాసం ఉంటున్న ఆశా లింగంగౌడ్‌కు ఫోన్‌ద్వారా తెలిపాడు. దీంతో లింగంగౌడ్‌తోపాటు మరో వ్యక్తి బెండి వీరేశ్‌తోక లిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే సందీప్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న లింగంగౌడ్ దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసు కొని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి దారుణ హత్య..

- కత్తులు, బ్లేడ్‌లతో పొడిచి దారుణం
- ప్రేమ వివాహమే కారణం..?
- ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘటన

బొల్లారం, డిసెంబర్ 22: ఓ యువకుడిని కత్తులు, బ్లేడ్‌లతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం..ఓల్డ్ బోయిన్‌పల్లి ఆలీ కాంప్లెక్స్ బస్తీకి చెందిన సమీర్(20) వెల్డింగ్ పనిచేస్తుంటాడు. శనివారం రాత్రి భోజనం చేసి ఇంటి బయట కూర్చుని స్నేహితులతో మాట్లాడుతు న్నాడు. సుమారు 11:20 గంటల సమయంలో ముసుగులు ధరించిన ముగ్గురు వ్యక్తులు వచ్చి సమీర్‌ను కత్తులు, బ్లేడ్‌లతో విచక్షణా రహితం గా దాడిచేసి అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సమీర్‌పై దాడికి పాల్ప డుతున్న సమయంలో స్థానిక యువ కులు వారించే ప్రయత్నం చేయగా వారిని కత్తులతో బెదిరించారు. సమా చారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. వివ రాలు తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

గత ఏడాది ప్రేమ వివాహం...

కాగా.. గత ఏడాది హస్మత్‌పే టకు చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ వివాహం నచ్చని అమ్మాయి తరుపు వారే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. సమీర్‌ను హత్య చేయడా నికి హంతకులు కొద్ది రోజులుగా బస్తీలో రెక్కీ నిర్వహించిన తర్వా తనే ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు ఒక అంచనాకు వచ్చారు. ఘటనా స్థలాన్ని డీసీపీ రష్మీ పెరుమాళ్, ఏసీపీ గోపాల కృష్ణ, బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారా యణ రెడ్డి, డీఐ సర్దార్ నాయక్, ఎస్సై నాగేంద్రబాబు, క్లూస్ టీం బృందం పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి..

ఎర్రగడ్డ, డిసెంబర్ 22: మద్యం మత్తులో స్నేహతుడిపై కత్తితో దాడికి పాల్పడగా అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బోరబండ పీఎస్ పరి ధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. బోరబండ, వినాయ కరావునగర్‌కు చెందిన వంశీ, ముఖేశ్‌లు స్నేహితులు. తరచూ మద్యం తాగు తుంటారు. ఈ క్రమంలో శనివారం వారిద్దరూ మాదాపూర్ ప్రాంతంలో మద్యం తాగి.. రాత్రి బోరబండకు వచ్చారు. వంశీ ఇంటి వద్ద మళ్లీ అర్ధరాత్రి వరకు మద్యం తాగారు. ఏదో విషయంపై వారిమధ్య వాగ్వాదం చోటు చేసు కున్నది. అప్పటికే ఫుల్‌గా మద్యం తాగిన ముఖేశ్...కత్తితో వంశీపై దాడికి పా ల్పడ్డాడు. గట్టిగా కేకలు వేయడంతో వంశీ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాం తాల వాళ్లు వచ్చారు. వంశీని దవాఖానకు తరలించారు. సమాచారం అందు కున్న పోలీసులు నిందితుడు ముఖేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

విద్యార్థి మృతి.. బస్సు డ్రైవర్ అరెస్ట్

ఖైరతాబాద్, డిసెంబర్ 22 : అతి వేగంగా..నిర్లక్ష్యంగా బస్సు నడిపి ఓ విద్యార్థి మృతికి కార కుడైన బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....విద్యానగర్‌కు చెందిన పున్నం లోకేశ్ (20) ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదు వుతున్నాడు. తన ద్విచక్రవాహనంపై స్నేహితుడితో కలిసి పంజాగుట్ట నుంచి అమీర్‌పేట మీదుగా వెళ్తుండగా, రిలయన్స్ స్మార్ట్ బజార్ వద్ద వెనక వైపు నుంచి అతి వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లోకేశ్ అక్కడికక్కడే మృతిచెందగా, స్నేహితుడికి తీవ్రగాయా లయ్యాయి. ఈ ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ బస్సుతోసహా పరారయ్యాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ పుటేజీల ద్వారా బస్సు, నిందితుడిని గుర్తించారు. నిందితుడు ఆదిలాబాద్‌కు చెందిన ఓం ప్రకాశ్ (36) గతం కొంత కాలంగా గో టూర్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడని తేలింది. ఈ నెల 20న పూణె నుంచి హైదరాబాద్‌కు వచ్చి, నాంపల్లిలో ప్రయాణికులను దించి, బాచుపల్లిలో బస్సును హాల్ట్ చేసేందుకు వెళ్తూ ఈ ప్రమాదానికి కారకుడయ్యాడు.

మహిళా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన 1991 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన మహిళా పోలీస్‌లు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకుషాపూర్‌లోని శ్రీనిధి రిసార్ట్స్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకుని.. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత నుంచి ప్రస్తుత తమ పరిస్థితులను సమీక్షించుకుని అనందోత్సహాల మధ్య ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా సదరు మహిళా పోలీస్ అధికారులు.. తమకంటే ముందు బ్యాచ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రథమ మహిళా పోలీస్ అధికారులు పద్మ, హైమావతి, శ్యామలను గౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 31 మంది మహిళా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

– ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22

బాక్సింగ్ పోటీల్లో హర్షవర్ధన్‌కు బంగారు పతకం

హర్షవర్ధన్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖైరతాబాద్, డిసెంబర్ 22 : ఎల్బీ స్టేడి యంలో జరిగిన బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఖైరతాబాద్‌కు చెందిన టి.హర్షవర్ధన్ బంగారు పతకాన్ని గెల్చుకున్నారు. ఇందిరానగ ర్‌లోని డబుల్ బెడ్రూంలో నివాసం ఉంటున్న అజయ్, మంగమ్మ కుమారుడు హర్షవర్ధన్ గతంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొం దాడు. ప్రస్తుతం జరిగిన పోటీల్లో 49–52 కేజీల విభాగంలో గెలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యా డు. ఈ సందర్భంగా 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌజింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్‌ను సత్కరించారు.

సీనియర్ జర్నలిస్టు హష్మీకి పరామర్శ

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కూతురును కోల్పోయిన సియా సత్ సీనియర్ జర్నలిస్ట్ హష్మీని టీయూడబ్ల్యూజే నాయకులు పరామర్శించారు. ఆదివారం సాయంత్రం హష్మీ స్వగృహానికి వెళ్లిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్య దర్శి ఆస్కాని మారుతీసాగర్, ఉపాధ్యక్షుడు రమేశ్ హాజారేలు హష్మీని పరామర్శించి ఓదా ర్చారు.

– సైదాబాద్, డిసెంబర్ 22

మీనాక్షి టవర్స్ వద్ద ప్రమాదాన్ని పరిశీలిస్తున్న డీజీ నాగిరెడ్డి

మీనాక్షి టవర్‌లో అగ్నిప్రమాదం

సెల్లార్ నుంచి 18వ అంతస్తు వరకు దగ్ధమైన కేబుల్స్

కొండాపూర్/మాదాపూర్ , డిసెంబర్ 22 : ఓ గేటెడ్ కమ్యూనిటీలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవిం చింది. ఈ ప్రమాదంలో సెల్లార్ నుంచి 18వ అంతస్తు వరకు ఉన్న విద్యుత్, ఇతర కేబుల్ వైర్లు పూర్తిగా కాలిబూడిద య్యాయి. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మాదాపూర్ ఖానామెట్‌లోని మీనాక్షి టవర్స్ పేరిట ఉన్న గేటెడ్ కమ్యూనిటీలోని బీ బ్లాక్ సెల్లార్ -2తో కలిపి 18 అంత స్తులతో భవనం ఉంది. ఆదివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూ ట్‌తో ఒక్కసారిగా 18 అంతస్తుల వరకు ఉన్న విద్యుత్, ఇతర కేబుల్స్ పూర్తిగా కాలిపోయి దట్టమైన పొగలు అలుముకు న్నాయి. సమాచారం అందుకున్న మాదాపూర్ ఫైర్ అధికా రులు, సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద తీవ్రతను రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ మేరకు మాదాపూర్ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైక్లీనింగ్ షాపులో..

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22: ప్రమాదవశాత్తు ఓ డ్రై క్లీనింగ్ షాపులో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. బాధితుల వివరాల ప్రకారం.. అత్తాపూర్ తేజస్వీ నగర్ కాలనీలోని ఎంఎం ఫ్యాబ్రిక్ పేరుతో డ్రై క్లీనింగ్ షాపు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి షాపు బంద్ చేసిన యజ మాని ఇంటికి వెళ్లిపోయాడు. ఆదివారం ఉదయం ఒక్కసారిగా షాపులో నుంచి మంటలు వస్తుండడంతో స్థానికులు గమ నించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరు కొని మంటలను ఆర్పి వేశారు. షాపులో ఉన్న సామగ్రి, బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు.

సింగరేణి కాలనీలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్

19 గ్యాస్ సిలిండర్లు, రెండు రీఫిల్లింగ్ కిట్లు స్వాధీనం

సైదాబాద్, డిసెంబర్ 22: సైదాబాద్ సింగ రేణి కాలనీలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల నుంచి కమర్షియల్ సిలిండర్లలోకి అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తిని సివిల్ సప్లై అధికా రులు పట్టుకున్నారు. అతని వద్దనుంచి 19 గ్యాస్ సిలిండర్లు, రెండు రీఫిల్లింగ్ కిట్లను స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై(ఏసీఎ స్‌ఓ) సీనియర్ సీఐ గోవర్ధన్‌రావు కథనం ప్రకారం.. సింగరేణి కాలనీలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నారని అందిన సమా చారం మేరకు స్థానిక పోలీసుల సహాయంతో సింగరేణి కాలనీలో దాడులు నిర్వహించగా సభావత్ చక్రీ నాయక్ అనే వ్యక్తి రీఫిల్లింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. అతని వద్దనుంచి 19 గ్యాస్ సిలిండర్లను, రెండు రీఫిల్లింగ్ కిట్లను స్వా ధీనం చేసుకొని.. అతనిపై కేసు నమోదు చేయించినట్లు ఆయన తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఎన్‌టీయూ ప్రతినిధులు

ప్రైమరీ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం

రవీంద్రభారతి, డిసెంబర్ 22: ప్రైమరీ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం బషీ ర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా శిరందాసు రామదాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వస్కుల రవికుమార్, రాష్ట్ర కోశాధికారిగా పానుగంటి నర్సింహాచారి, ఉపాధ్యక్షుడిగా కునుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడిగా డా.వేదప్రకాశ్‌జోషి, మహిళా కార్యదర్శిగా ఎల్.భవానీ, కార్యదర్శిగా కర్నాటి గిరిబాబులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శిరందాసు రామదాసు మాట్లా డుతూ.. ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపా ధ్యాయుడు, ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. ప్రతి సంవత్సరం బదిలీలు, నెల వారీగా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరి బాబు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ లోని ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో బిర్యానీలో వచ్చిన బ్లేడ్

బిర్యానీలో బ్లేడ్..

- ప్రశ్నిస్తే ఆదర్శ్ బార్ యాజమాన్యం నిర్లక్ష్యపు సమాధానం..
- బార్ సీజ్ చేయాలని బాధితుడి ఆందోళన... పోలీసులకు ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22: హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా బార్ అండ్ రెస్టారెంట్‌లో తింటున్న బిర్యా నీలో బ్లేడ్ రావడంతో కస్టమర్ ఉలిక్కిపడ్డాడు. చూడకుండా తింటే తన పరిస్థితి ఏంటని ఆందోళనకు గురయ్యాడు. హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో బార్ ముందు ఆందోళనకు దిగాడు. ఈ సంఘటన ఘట్‌కేసర్ పట్టణం మైసమ్మగుట్ట సమీపంలోని ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెం ట్‌లో జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా మక్త అనంతారం గ్రామానికి చెందిన బింగి అయిలయ్య శని వారం రాత్రి ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లాడు. బిర్యానీ తింటుండగా బ్లేడ్ నోటిలోకి వచ్చింది. వెంటనే బయటకు తీసి చూసి.. ఒక్కసారిగా ఆందోళనకు గురై హోటల్ యాజమా న్యాన్ని నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. అనం తరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. సంబంధిత అధి కారులు బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పడుకున్న యువకుడిపైకి దూసుకెళ్లిన కారు

- అక్కడికక్కడే మృతి
- సూరారంలో ఘటన

దుండిగల్, డిసెంబర్ 22 : రోడ్డు పక్కన పడుకున్న గుర్తు తెలియని యువకుడిపై నుంచి కారు దూసుకెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన సూరారం పోలీ స్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం...గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి, సాయిబాబానగర్ చౌరస్తా సమీపంలో గుర్తు తెలియని యువకుడు(25–30) శనివారం రాత్రి రోడ్డు పక్కన పడుకు న్నాడు. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో సూరారం చౌరస్తా నుంచి షాపూర్‌నగర్‌కు వేగంగా వెళ్తున్న కారు (ఏపీ 10 బీఎఫ్ 9392) రోడ్డు పక్కన పడుకున్న వ్యక్తిని ఢీకొట్టి కొద్దిదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో తీవ్రగాయాలతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడికి సంబంధించిన వివరాలు స్థానికంగా అడిగినా ఎలాంటి సమా చారం లభించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తి మృతదే హంగా కేసు నమోదు చేసి .. గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి ..

కాచిగూడ, డిసెంబర్ 22: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ సుబ్బారావు కథనం ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(35) ఆది వారం యాకత్‌పుర రైల్వేస్టేషన్–1లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలిం చారు. మృతుని ఒంటిపై నీలిరంగు చొక్కా, నీలిరంగు జీన్స్ ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. మృతుని వివ రాల కోసం ఫోన్: 9494824535లో సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

స్పా నిర్వాహకులపై కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 22: నిబంధనలు ఉల్లంఘి స్తున్న స్పా సెంటర్ నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నం.11లోని ఆర్‌కే రెసిడెన్సీలో గ్రీన్ ట్రీ సెలూన్ అండ్ స్పా పేరుతో నిర్వ హిస్తున్న మసాజ్ సెంటర్‌లో క్రాస్ మసాజ్ చేస్తున్నారని ఫిర్యా దులు అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు శనివారం రాత్రి సోదాలు నిర్వహించారు. హైకోర్టు నిబంధనలు పాటించడం లేదని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని, ప్రొపెషనల్ థెర పిస్టు లేరని గుర్తించిన పోలీసులు నిర్వాహకురాలు శ్రీసత్య మీద కేసు నమోదు చేశారు.

కోడి పందేలు .. 11 మంది అరెస్ట్

జేడిమెట్ల, డిసెంబర్ 22 : కోడి పందేలు ఆడుతున్న 11 మందిని జేడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ గ్రౌండ్‌లో 11 మంది కోడి పందేలు ఆడుతున్నారు. సమాచారం అందుకున్న జేడిమెట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని పట్టుకు న్నారు. అనంతరం వారినుంచి రూ.15,440లు, ఆరు కోళ్లు, 9 మొబైల్ ఫోన్లు, 16 కత్తులను స్వాధీనం చేసుకున్నారు.

మూడు రోజుల క్రితం అదృశ్యమై మృతదేహమై తేలాడు..

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 22 : మూడు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి ఆదివారం ఎయిర్‌పోర్టులోని నిర్మానుష్య ప్రాంతంలో శవమై కనిపించాడు. ఆర్‌జీఐఏ పోలీసుల వివ రాల ప్రకారం.. మూడు రోజుల క్రితం శంషాబాద్ మండలం లోని పాలమాకుల గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్(67) మానసికంగా ఇబ్బందులు పడుతుండడంతో కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకువెళ్లి..తిరిగి వస్తున్న క్రమంలో శంషాబాద్‌లో బస్సు దిగిన వెంకటయ్యగౌడ్ కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆర్‌జీఐఏ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ప్రధాన ద్వారం వద్ద సెక్యూరి టీకి దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఘటనా స్థలానికి చేరుకున్న వారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వెంకట య్యగౌడ్‌గా గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001,
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

234th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at **Troop Bazar, Hyderabad** on **30.12.2024** The EMD of **Rs. 10,000/-** will be collected in Cash on **production of PAN & Residence Proof (Xerox)** along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin at **01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **23.12.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

SAIDABAD BRANCH: (1) 787/37827, G. Joshua Victor, H.No. 16-2-936/2/A, Sri Nilayam Saidabad, Hyd. (2) 787/37835, Surender Singh Maan, H.No. 16-10-27/46/1, 85/2RT, Municipal Colony, Malakpet, Hyd. (3) 787/37840, Ch. Murali Krishna, H.No. 17-1-391/7/101, Subrahmanya Nagar, Hyd. (4) 787/37845, G. Joshua Victor, H.No. 16-2-936/2/A, Sri Nilayam Saidabad, Hyd. (5) 787/37849, A. Sukanya Reddy, H.No. 16-1-24/107/3RT, Saidabad, Hyd. (6) 787/37860, Khaleel Ahamed, H.No. 16-2-836/D/8/4, Madhav Nagar, Hyd. (7) 787/37884, Pulimamidi Venkateswarlu, H.No. 16-1-183, Saidabad, Hyd. (8) 787/37915, P. Lalitha, H.No. 16-2-836/C/7, Madhava Nagar, Hyd. (9) 787/37928, Gadhe Joshua Victor, H.No. 16-2-836/2/A, Sri Nilayam, Madhava Nagar, Hyd. (10) 787/37947, B. Parimala, 229/2RT, Saidabad, Hyd. (11) 787/37967, K. Sharath Kumar, H.No. 16-1-305/1, Saidabad, Hyd. **HIMAYATHNAGAR BRANCH**: (1) 787/23152, Mr N.Srinivas, Sripmam Colony, Teegalguda, Saleemnagar, Hyd. (2) 787/23221, Mrs Mudha Malathi, F.No.504, Sri Sai Towers SBI Colony, Sec-bad. (3) 787/23222, Mr Mudha Rajendra Chaitanya, F.No.504, Sri Sai Towers SBI Colony, Sec-bad. **DILSUKHNAGAR BRANCH:** 787/26781, Mr Kanugu Venkatesh, P.No.B54, Ground Floor, Kranthi Nagar, Saroornagar, Hyd. **BAGHLINGAMPALLY BRANCH**: (1) 787/29654, Mr Ganji Ramakrishna, Gowliguda, Hyd. (2) 787/29706, Mr Daramalla Janaiah, 3rd Floor, Mass Heights, Rd.No.8, Banjara Hills, Hyd. (3) 787/29707, Mr WS Srinivas Raju, F.No.101, Maruthi Emerald, Malakpet, Hyd. (4) 787/29708, Mr Mathangi Saidulu, Indira Nagar, Rd.No.2, Banjara Hills, Hyd. (5) 787/29710, Mr Kosake Naveen, Heera Nagar, Asif Nagar, Hyd. (6) 787/29711, Mr Vemula Balraj, NBT Nagar, Rd.No.2, Banjara Hills, Hyd. (7) 787/29763, Mr Kosake Naveen, Heera Nagar, Asif Nagar, Hyd. **LOTHUKUNTA BRANCH**: (1) 787/13564, Mr Pabba Ramchander, Sree Rama Bhavanamu, West Marredpally, Sec-bad. (2) 787/13565, Mr Pabba Ramchander, Sree Rama Bhavanamu, West Marredpally, Sec-bad. (3) 787/13566, Mr Pabba Ramchander, Sree Rama Bhavanamu, West Marredpally, Sec-bad. **VENGAL RAO NAGAR BRANCH**: 785/4524, Mr Kokkiligadda Veera Venkatesh, 18/D, Vengal Rao, Nagar, Hyd. **ALWAL BRANCH**: 787/17592, Vanner Manikanta, H.No. 11-12, Sriram Nagar Colony, Balajinagar, Hyd. **JUBILEE HILLS BRANCH**: (1) 787/31125, Mrs B.Jaya Madhuri, Venkatagiri, Yousufguda, Hyd. (2) 787/31197, Mr Rajan Gandhi.R, H.No.209/I, Typr Site-3, NRR Puram, Borabanda, Hyd. (3) 787/31213, Mrs Kalyan Kunchala, H.No.8-2-293/82/CSN/F/3, 8-2-29 to 8-2-293/82/CSN/Nos, Film Nagar, Hyd. (4) 787/31221, Mr Bagavatula Babji, Rd.No.71, Navanirman Nagar, Jubilee Hills, Hyd. (5) 787/31223, Mrs Chintakuntla Saritha, P.No.59 & 62, F.No.402, Hasthinapuri Colony, Hyd. (6) 787/31237, Ms Gurukula Neeraja, P.No.18, F.No.404, Panchavati Township, Manikonda, Hyd. (7) 787/31238, Mrs Chintakuntla Saritha, P.No.59 & 62, F.No.402, Hasthinapuri Colony, Hyd. (8) 787/31239, Mrs Mohameed Anwari Begum, Jamail Kunta, Tolichowki, Golconda, Hyd. (9)